మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

శుక్రవారం FRIDAY 22.3.2024

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 287 ‖ వెల (Price) రూ.6.50


శుక్రవారం, సూర్యోదయం: 6-18, సూర్యాస్తమయం: 6-27. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి పూర్తి. నక్షత్రం: మఖ తెల్లవారుజామున 4-27 వరకు. వర్జ్యం: పగలు 2-58 నుంచి సాయంత్రం 4-44 వరకు. రాహుకాలం: ఉదయం 10-52 నుంచి పగలు 12-22 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-44 నుంచి ఉదయం 9-33 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-47 నుంచి పగలు 1-35 వరకు. అమృతకాలం: రాత్రి 1-45 నుంచి రాత్రి 3-33 వరకు.





# కేజ్రీవాల్ అరెస్ట్

## ఎదిరిస్తే ఖైదులోకే..

స్వతంత్ర భారత చరిత్రలో పదవిలో ఉండి సీఎం అరెస్ట్ కావడం ఇదే మొదటిసారి

## 'సామాన్యుడి'కి సంకెళ్లు

**పొట్టిచేతుల చొక్కా.. గళ్ల అంగి.. కాళ్లకు స్లిప్పర్లు.. మెడచుట్టూ మఫ్లర్!**

అధికార దర్పం లేదు.. హంగూ ఆర్భాటం ఉండదు.. ఈ దేశంలో సామాన్యుడికి అతడో ప్రతీక.. నిజమైన దేశభక్తికి, విద్వేషం లేని హైందవానికి, విలువలకు కట్టుబడిన రాజకీయానికి, నిలువెత్తు నిజాయితీకి ప్రతిరూపం. ఆయన ఆమ్‌ఆద్మీ!.. ఆయన అరవింద్ కేజ్రీవాల్!

ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. స్వతంత్ర భారతదేశంలో పదవిలో ఉండగానే అరెస్టు చేయబడిన తొలి ముఖ్యమంత్రి కేజ్రీవాల్. ఇది ధిక్కరణకు పడిన సంకెళ్లు! ఢిల్లీ పాదుషాల పాదాల ముందు మోకరిల్లనందుకు ఫలితం!

**రాజకీయ మాలిన్యాన్ని ఊడ్చిపారేసేందుకు చీపురుపట్టినవాడు ఇంకు చల్లిననాడు భయపడలేదు కాబట్టే.. మరో మరక! ఆ పై ఇంకొకటి! మనవాడు కాకపోతే, మనతో రాకపోతే.. మసిపూసేయడమే!**

స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్ల 7 నెలల 7 రోజులు..! ప్రజాస్వామ్య పండుగ అయిన సార్వత్రిక ఎన్నికలముందు నిలిచిన భారతదేశంలో నియంతృత్వం జడలు విప్పుతున్నది. సాక్షాత్తూ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం రాజకీయ వికృత క్రీడ! కోర్టుల్లో కేసు నడుస్తుండగానే.. అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లే అవకాశం ఇవ్వకుండానే.. ఎదిరించినవాళ్ల గొంతును దర్యాప్తు పేరుతో దౌర్జన్యంగా నొక్కడమే నయా రాజకీయం.

ఇప్పుడు దేశంలో ఎక్కడ ఏ అరెస్టు జరిగినా చెప్పే కారణం ఒక్కటే.. 'ఢిల్లీ మద్యం పాలసీ కేసు'! ఒకే తాడును దేశంలో వేర్వేరు రాష్ట్రాల్లోని విపక్ష పార్టీల మెడకు చుడుతున్నదీ కేసు! ఎదిరించినవారిపై దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నది అధికారగర్వం. ఎదురునిలిచిన పార్టీలన్నింటినీ ఒకే మద్యం సీసాలో కుక్కేసి బిరడా బిగించాలన్నదే దాని కుతంత్రం!

మొన్న మనీశ్ సిసోడియా.. నిన్న కవిత.. నేడు కేజ్రీవాల్! ఒకే దేశం.. ఒకే ఆరోపణ.. ఒకటే ఫార్మాట్! సందెవేళ సెర్చ్‌వారంట్‌తో వాలిపోయే దర్యాప్తు బృందం.. చీకటిపడ్డాక అరెస్టు వారంట్‌తో పట్టుకెళ్తుంది.

**కేసుల్ని అల్లేసి, బురదజల్లేసి.. జనబాహుళ్యం ముందు బదనాం చేసేశామనే క్రూర వికటాట్టహాసం ఆ తర్వాత రోడ్‌షోలో ప్రతిధ్వనిస్తుంది.**

## మద్యం పాలసీ కేసులో ఈడీ 'చీకటి చర్య'

- దేశ రాజధానిలో గురువారం రోజంతా హైడ్రామా
- కేజ్రీకి ముందస్తు బెయిల్ ఇవ్వలేమన్న ఢిల్లీ హైకోర్టు
- సరిగ్గా ఆ సమయం కోసమే వేచిచూసిన ఈడీ బృందం
- వెనువెంటనే కేజ్రీ నివాసానికి 12 మంది అధికారులు
- సోదాల కోసం మాత్రమే వచ్చామంటూ సెర్చ్ వారెంట్
- తర్వాత సీఎం ఫోన్ స్వాధీనం.. బంధువులవి కూడా
- రెండు గంటల విచారణ.. అరెస్టు చేస్తున్నట్టు ప్రకటన
- సుప్రీంకు వెళ్లే సమయం ఇవ్వకుండా పక్కా వ్యూహం
- కేంద్ర సర్కారుకు వ్యతిరేకంగా ఆప్ కార్యకర్తల నిరసన
- ఢిల్లీలో హైటెన్షన్.. భారీఎత్తున పోలీసుల మోహరింపు
- అర్ధరాత్రి సుప్రీంకు కేజ్రీవాల్ బృందం.. నేడు విచారణ
- పీఎంఎల్ఏ కోర్టులో కేజ్రీవాల్‌ను ప్రవేశపెట్టనున్న ఈడీ
- కేజ్రీకి దేశవ్యాప్తంగా సంఘీభావం.. విపక్ష నేతల మద్దతు
- కేజ్రీ రిజైన్ చెయ్యరు.. జైల్లో ఉన్నా ఆయనే సీఎం: ఆప్
- ఒక్క బీజేపీ నేతనైనా అరెస్ట్ చేశారా?: సీఎం స్టాలిన్
- పిరికితనానికి ఈ అరెస్టే నిదర్శనం: సీఎం విజయన్
- విపక్షం లేకుండా చేయడమే వారి ఆలోచన: అఖిలేశ్



గురువారం ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను ఆయన అధికారిక నివాసంలో అరెస్ట్ చేసి తీసుకువెళ్తున్న ఈడీ అధికారులు

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ): 'ఢిల్లీ మద్యం పాలసీ' కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం రాత్రి అరెస్టు చేశారు. నాటకీయ పరిణామాల మధ్య జరిగిన ఈ అరెస్టును ఆప్ నేతలు ఖండించారు. అరెస్టుకు నిరసనగా కార్యకర్తలతో కలిసి సీఎం ఇంటిముందు భారీగా ఆందోళనలు చేపట్టారు. దీంతో భద్రతా బలగాలను భారీగా మోహరించారు. ఇంటి › 7వ పేజీలో

**గత పదేండ్లలో ఈడీ నమోదు చేసిన కేసుల్లో 95% విపక్ష నేతలపైనే!**

**2014 తర్వాత ఈడీ అభియోగాలు రుజువైంది కేవలం 0.46% కేసుల్లోనే!**

## ఇది రాజకీయ ప్రతీకార దాడి

- నిరాధార ఆరోపణలతో టార్గెట్
- బీజేపీ చేతిలో సాధనాలుగా ఈడీ, సీబీఐ : కేటీఆర్ › 7
- కేజ్రీవాల్ అరెస్టుకు ఖండన

---

• **కేంద్రానికి ఎదురుదెబ్బలు**



## మా ఆదేశాలనే ధిక్కరిస్తారా?

- తమిళ నాడు గవర్నర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- పొన్ముడిని మంత్రిగా నియమించడంపై 24 గంటల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశం › 11

## 'ఫ్యాక్ట్ చెక్'పై స్టే

- భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు సంబంధించిన అంశమని సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- బాంబే హైకోర్టు తుదితీర్పు వెలువడే వరకూ అమలుపై స్టే కొనసాగింపు › 11

## సైట్లో బాండ్ల డాటా

- ఈసీ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాల వెల్లడి
- సుప్రీంకోర్టు ఆదేశాలతో కదిలిన ఎస్బీఐ › 11
- ఎన్నికల బాండ్ల వివరాలు ఈసీకి అందజేత

## మెసేజ్‌లు ఆపండి!

- వికసిత్ భారత్ సందేశాలు నిలిపివేయండి
- కేంద్రానికి ఎన్నికల సంఘం ఆదేశం › 11
- కోడ్ ఉల్లంఘించడంపై ఫిర్యాదుల వెల్లువ

• **నేల వాలిన ఆశలు..**



సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం వన్‌పల్లిలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలు

# ఎకరానికి 15000

## రాళ్లవాన నష్టానికి పరిహారం అందజేస్తాం

- ఆందోళన వద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది
- ఒకేదఫాలో రూ.2 లక్షల రుణమాఫీకి యోచన
- రైతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ
- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన

సిరికొండ/భిక్కనూరు/దోమకొండ, మార్చి 21: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పరిహారం ఇస్తామని ప్రకటించారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను జూపల్లి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్యపడొద్దని, జరిగిన నష్టంపై సర్వే పూర్తి కాగానే ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకుంటుందని చెప్పారు. 69 లక్షల రైతులకు గాను 58 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా పథకం కింద వారి ఖాతాల్లో డబ్బులు › 2వ పేజీలో

## పంటలకు నీళ్లు కష్టమే

- తాగునీటికే తండ్లాడుతున్నం
- కర్ణాటకలోనూ కరువుంది
- నీళ్లడిగే పరిస్థితి లేదు › 5
- సీఎం పదవిపై ఆశలేదు
- మంత్రి పొంగులేటి చిట్‌చాట్

## కౌలురైతు ఆత్మహత్య › 5

దిగుబడి రాక, అప్పులు తీర్చలేక ఉరి వేసుకొని బలవన్మరణం






## పెండ్లి డబ్బుకూ ఆధారాలు తప్పనిసరి

- 50 వేలకు మించి నగదు ఉంటే పత్రాలుండాల్సిందే
- వేసవి అయినా పోలింగ్ సమయం పెంచే చాన్స్ లేదు
- 190 రకాల ఎన్నికల మెటీరియల్ పంపిణీ షురూ
- 27 రకాల సాఫ్ట్‌వేర్, యాప్‌లను వినియోగిస్తున్నాం
- 40 కంపెనీల కేంద్ర బలగాలు.. 3 రాష్ట్రాల పోలీసులు
- అసెంబ్లీ ఎన్నికల్లో 5 వేల కేంద్రాల్లో తక్కువ పోలింగ్



'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో సీఈవో వికాస్‌రాజ్ › 2


